http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 8 ఏప్రిల్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## పానికన్' గా ఉండొద్దు ట్రంప్ ఆసక్తికర ట్వీట్



- ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్
- సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు
- అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్

రెండో పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ లు పెంచడం ద్వారా సంచలనం సృష్టించారు. అయితే, ప్రపంచ దేశాల మాట అటుంచితే, సొంత దేశంలోనే ట్రంప్ విధానాలపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా అమెరికా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు.

## ట్రంప్ సుంకాలు విధించినప్పటి నుంచి ప్రపంచం ఇబ్బంది పడుతోంది: శశిథరూర్

- అమెరికాతో ద్వైపాక్షిక చర్చల ద్వారా భారత్‌కు ఉపశమనం లభిస్తుందని ఆశాభావం
- ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు అన్ని దేశాలకూ ప్రతికూల వార్తే అన్న శశిథరూర్
- టారిఫ్‌తో ఇంకా భవిష్యత్తులో ఏం జరుగుతుందోనని ఆందోళన



వివరాలు 2లో

### అక్కడ ఆయన కొట్టిన దెబ్బకు ఇక్కడ మన

## రొయ్య ఎగిరిపోయింది: చంద్రబాబు



- సుంకాలు పెంచేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఆక్వా రంగంపైనా తీవ్ర ప్రభావం
- ఏం చేయాలో నాకే అర్థం కావడంలేదంటూ
- చంద్రబాబు వ్యాఖ్యలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించిన నేపథ్యంలో, ఆక్వా రంగం సంక్షోభంలో చిక్కుకుంది. ట్రంప్ టారిఫ్ పెంపు ప్రకంపనలు ఏపీలోనూ వినిపిస్తున్నాయి. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు.
“ఇవాళ అమెరికాను చూస్తే అతలాకుతలం అయిపోయింది. అక్కడ ఆయన కొట్టిన

-మిగతా2లో

### తెలంగాణ సచివాలయంలో మీనాక్షి

## షాడో ముఖ్యమంత్రిగా సమీక్షలు చేస్తున్నారు: జీవన్ రెడ్డి



- రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గోల్లు గిల్లుకుంటున్నారని ఎద్దేవా
- ఏఐసీసీ పెద్దల దృష్టిలో రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు అని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి తోకను కత్తిరించి పక్కన పెట్టారని వ్యాఖ్య
- కాంగ్రెస్‌ను గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారని వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సచివాలయంలో షాడో ముఖ్యమంత్రిగా సమీక్షలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. నిజామాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గోళ్లు గిల్లుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తుల ప్రమేయం పెరిగిందని ఆరోపించారు. ఏఐసీసీ పెద్దల దృష్టిలో రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు అని, ఆయనను రాహుల్ గాంధీ కూడా నమ్మడం లేదని అన్నారు. అందుకే రేవంత్ రెడ్డి తోకను కత్తిరించి పక్కన పెట్టారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిని అదుపు చేసేందుకు రాహుల్ గాంధీ దూతగా మీనాక్షి నటరాజన్

-మిగతా2లో

## ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు: చంద్రబాబుపై జగన్ విమర్శలు



- ట్రంప్ టారిఫ్ వార్
- ఏపీలో ఆక్వా రంగం దెబ్బతింటోందంటూ కేంద్రానికి చంద్రబాబు లేఖ
- ఆక్వా రంగం సంక్షోభంలో ఉంటే చంద్రబాబు నిద్రపోతున్నారా అంటూ జగన్ ఆగ్రహం

ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను

మిగతా2లో

## దిల్‌సుఖ్ నగర్ బాంబు పేలుళ్ల కేసులో రేపు తెలంగాణ హైకోర్టు తీర్పు

- 2013లో వరుస పేలుళ్లలో 18 మంది మృతి
- నిందితులకు ఉరిశిక్ష విధించిన ఎన్ఐఏ కోర్టు
- తీర్పుపై హైకోర్టును ఆశ్రయించిన ముద్దాయిలు

పన్నెండేళ్ల క్రితం దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల కేసులో రేపు తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన వరుస పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి 2016లో ఎన్ఐఏ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఉరిశిక్ష విధించింది.
దీనిపై ముద్దాయిలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం (ఏప్రిల్ 8) తీర్పు వెలువరించనుంది. ఈ కేసులో నిందితుడు భత్కల్ ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు.

## టీ20 క్రికెట్లో చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

- ఇవాళ ముంబయి ఇండియన్స్ పై కోహ్లీ అర్ధసెంచరీ
- టీ20 క్రికెట్లో 13 వేల పరుగులు పూర్తి
- అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన తొలి భారత బ్యాటర్ గా రికార్డు
- 13 వేల మార్కును చేరుకున్న తొలి భారత ఆటగాడిగానూ రికార్డు

ముంబయి వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 13,000 పరుగులు చేసిన భారత బ్యాట్స్ మన్ గా చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 13 వేల పరుగులు చేసిన తొలి భారత క్రికెటర్‌గా కూడా నిలిచాడు. కోహ్లీ 386 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత అందుకున్నాడు. నేటి మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ బాది అభిమానులను అలరించాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

### హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు...

## కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం



- వర్సిటీ విద్యార్థులపై కేసుల విషయంలో భట్టి విక్రమార్క ఆదేశాలు
- కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని స్పష్టీకరణ
- న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచనలు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో సబ్ కమిటీ

మిగతా2లో

# ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు

-మొదటి పేజి తరువాయి

దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని మండిపడ్డారు. ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఆక్వా రంగంపై పడుతోందని, కేంద్రం చర్యలు తీసుకోవాలంటూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై జగన్ స్పందించారు.రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగన్ నిలదీశారు. ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? అని విమర్శనాస్త్రాలు సంధించారు."100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. ోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90 వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64 వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54 వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు" అంటూ జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు.

# లక్ష్మీపురంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ.





## మంచి ఆరోగ్య అలవాట్లు అలవర్చుకోవాలి.

## లక్ష్మీ పురం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గౌతమి.

**ఎటపాక, ఏప్రిల్ 7,:** అల్లూరి జిల్లా, ఏప్రిల్ ఏడవ తేదీ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం పురస్కరించుకొని లక్ష్మీ పురం గ్రామంలోని పి.హెచ్.సి పరిధిలో అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమి మాట్లాడుతూ తల్లులు మరియు శిశువుల ఆరోగ్యం, ఆరోగ్యకర సమాజాలకు పునాది అనే నినాదంతో ప్రపంచం ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిందని దీనికి అనుగుణంగా ప్రజలలో ముఖ్యంగా గర్భిణులకు, బాలింతలకు అవగాహనా సదస్సులునిర్వహించాలనిగర్భిణీలకు పోషకాహార అవసరతను తెలియజేసి సమయానుకూలంగా గర్భిణీలకు, శిశు వులకు వ్యాధినిరోధక టీకాలను అందించాలని, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతా రన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచు కుంటున్నా మన్నారు. ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర తదితర సమస్యల కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నామన్నారు. ఏప్రిల్ 7వ తేదీన జరిగిన 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా మన జీవన శైలిలో మార్పులు, వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో తెలుసు కోవాలన్నారు. తెల్లవారు జామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం తదితర పనులు చేయాలన్నారు. అంతే కాకుండా సహజసిద్ధంగా పండే కూరగాయలు, పండ్లు, తృణధాన్యా లను తినడం. ఆరుబయట గాలిని పీలుస్తుండటం, స్వచ్ఛమైన నీటిని తాగుతూ ప్రశాంతంగా బతకడం అనేది ఒకప్పటి జీవనశైలన్నారు. కానీ గాడి తప్పిన ప్రస్తుత మన జీవినశైలి. అదుపు తప్పిన ఆహారపు అలవాట్లు మరియు వత్తిడి కారణంగా డయాబెటీస్, హై బీపీ(రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం తదితర అనేక జబ్బుల బారిన పడుతున్నా మన్నారు. సహజ సిద్ధమైన ఆహారాలు, సంప్రదాయక వంటలు పూర్తిగా కనుమరుగు అయిపోయా యన్నారు. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, బేకరీ ఐటమ్స్ కు శీతల పానీయాలు తదితర అనారోగ్యకర అలవాట్లకు నేటి సమాజం బాగా అలవాటు పడిపోతుం దన్నారు. అంతే కాదు సమయానికి తినడం దాదాపు మర్చిపోయామనే చెప్పొచ్చన్నారు. వేళా పాళా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తినేయడం ఇప్పుడు ఒక అలవాటుగా మారిం దన్నారు. ఏసిలు, సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లు, కంప్యూటర్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల వాడకం పెరిగిందన్నారు. కదలిక లేని నిశ్చల జీవితం, వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట, ఒత్తిడి మరియు ఆందోళన రూపంలో మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోందన్నారు. రవాణా కోసం వాహనాలను మాత్రమే ఉపయోగించడం మరియు శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం గుండె జబ్బులు మరియు మెదడు స్ట్రోక్ కు దారితీస్తోందన్నారు. ఇప్పుడు చాలా మంది ఇంటర్నెట్ నుండి సూచనలు తీసుకోవడం అనేది ట్రెండింగ్ లో ఉండటం వల్ల స్వయంగా డాక్టర్స్ ని సంప్రదించ కుండా వారే మెడిసిన్స్ వాడటం కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. కొన్ని ప్రదేశాలలో క్వాక్ కల్చర్ కూడా కొన్ని సందర్భాలలో మరింత హానికరం అన్నారు. ఈ అవగాహనా కార్యక్రమంలో సూపర్వైజర్ ,హెల్త్ అసిస్టెంట్ లు, ఎ.ఎన్.ఎం లు, ఫార్మసిస్ట్ , టెక్నీషియన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో టూరిజం,ఇండస్ట్రియల్ ఏర్పాటుకు చర్యలు...

## ప్రజా ప్రతినిధులు,గిరిజన సంఘాలు, వివిధ వర్గాలు వారు సూచనలు సలహాలు...

**రంపచోడవరం, ఏప్రిల్ 07:** ఏజెన్సీలోని టూరిజం, ఇండస్ట్రియల్ అభివృద్ధి చేయుటకు ఈనెల 9వ తారీఖున ఏజెన్సీలోని ప్రజా ప్రతినిధులతో వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల 9వ తారీఖున అరకు పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, రంపచోడవరం శాసనసభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసి,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్ లు, ఎన్జీవోలు, న్యాయవాదులు,ఏజెన్సీలోని అన్ని గిరిజన తెగల పెద్దలతో టూరిజం అభివృద్ధిపై,ఇండస్ట్రియల్ పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు, అభివృద్ధి చేయుటకు ఈనెల 9వ తారీకు బుధవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు పార్లమెంటు సభ్యులు,శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులతో అదేవిధంగా ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పబ్లిక్ పర్సన్స్ తో, అన్ని గిరిజన తెగల లీడర్లతో, లాయర్లతో, అడ్వకేట్లతో, అదేవిధంగా మీడియా ప్రతినిధులతో టూరిజం అభివృద్ధిపై, మినీ పరిశ్రమలు ఏర్పాటు కొరకు వర్క్ షాపు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ వర్క్ షాప్ ను ఏజెన్సీలోని గిరిజనులు సద్వినియోపరుచుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంత టూరిజం అభివృద్ధికి, మినీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధుల సలహాలు సూచనలు, న్యాయవాదుల సూచనలు సలహాలు, గిరిజన సంఘాల ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకొని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడునందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు...

# కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం

-మొదటి పేజి తరువాయి

సభ్యులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.జ్యుడీషియల్ రిమాండులో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను ఉపముఖ్యమంత్రి ఆదేశించారు.

# కోనసీమలో డ్రిల్లింగ్ఆపరేషన్స్ వలన పర్యావరణానికి ముప్పు...



ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ

**అమలాపురం ఏప్రియల్ 7 :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో చమురు మరియు గ్యాస్ సంస్థల డ్రిల్లింగ్ ఆపరేషన్స్ వలన పర్యావరణం పాడై వ్యవసాయ రంగం నాశనం అయిపోతుందని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లో ఆయన సోమవారం వినతిపత్రం సమర్పించారు.తాము గత 30 సంవత్సరాలుగా పర్యావరణ రక్షణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు కోనసీమలో గ్యాస్ అన్వేషణ 1980 నుంచి ప్రారంభమైందని 2001లో ఆఫ్ సోర్స్ డి.6 లో 7645 చదరపు కిలోమీటర్లు గోదావరి మరియు కృష్ణ డెల్టాలో మొత్తం పర్యావరణం కాలుష్యానికి గురవుతుందన్నారు.దీన్ని నిరోధించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ కోరారు.చమురు ఉత్పత్తుల వల్ల డొమెస్టిక్ వాల్యూస్ ద్వారా లూథ్ తక్కువగా ఉన్న డెల్టాలో భూగర్భ జలాలు ఉప్పు నీరుగా మారి మంచినీరు కలుషితం అవుతుందన్నారు.దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.పర్యావరణం కాపాడటం కోసం మొక్కలను పెంచి వాటి రక్షణకు గ్రిల్స్ ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్, రామకృష్ణ,గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు...

# యువతకు ఉద్యోగాలు ఇవ్వండి: రాహుల్ గాంధీ

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ

బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత

తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ

బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

# అక్కడ ఆయన కొట్టిన దెబ్బకు ఇక్కడ మన రొయ్య ఎగిరిపోయింది: చంద్రబాబు

-మొదటి పేజి తరువాయి

దెబ్బకు ఇక్కడ మన రొయ్యంతా ఎగిరిపోయింది. నాకేం సంబంధం అనుకుంటే ఎలా? యాక్షన్ కు రియాక్షన్స్ ఉంటాయి. ఇప్పుడు ఏం చేయాలో నాకే అర్థం కావడంలేదు. అందుకే ఈ రోజు మధ్యాహ్నం మీటింగ్ పెట్టుకున్నాం. దీనిపై రివ్యూ చేస్తున్నాను. ఒక నిర్ణయంతో ప్రపంచం అంతా కూడా ప్రభావితమైంది. ట్రంప్ నిర్ణయంతో అమెరికన్లకు లాభమా, నష్టమా అంటే.... అక్కడ కూడా 2 వేల ప్రాంతాల్లో నిరసనలు జరుగుతున్నాయి. అమెరికాలో ఈ స్థాయిలో నిరసనలు జరగడం నేను ఎప్పుడూ వినలేదు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# తెలంగాణ సచివాలయంలో మీనాక్షి షాడో ముఖ్యమంత్రిగా సమీక్షలు చేస్తున్నారు: జీవన్ రెడ్డి

-మొదటి పేజి తరువాయి

వచ్చారని అన్నారు. ఆమె ఏ హోదాలో సచివాలయంలోకి అడుగు పెట్టారో చెప్పాలని నిలదీశారు. సచివాలయంలో సమావేశాలు పెట్టాల్సిన ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో, గాంధీ భవన్‌లో సమావేశాలు పెట్టాల్సిన మీనాక్షి నటరాజన్ సచివాలయంలో పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు.ముఖ్యమంత్రి పదవిని కాపాడుకునేందుకు బడేబాయ్‌తో చోటేబాయ్ స్నేహం చేశారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో డీల్ చేసుకున్నాకే తెలంగాణలోని విశ్వవిద్యాలయాల భూములను అమ్మకానికి పెట్టారని మండిపడ్డారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ లాంటి వారు ముఖ్యమంత్రికి రక్షణ కవచంలా నిలుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రానికి బీఆర్ఎస్ ఇంటి పార్టీ అని, అలాంటి పార్టీని ఓడించినందుకు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. ఎన్నికల హామీలలో దాదాపు అన్నింటికి ఎగనామం పెట్టారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటేనే హామీలకు సమాధి అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి అమ్ముడుపోవడం అలవాటేనని, అందుకే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బడే భాయ్‌కి చోటే భాయ్ తోఫా ఇచ్చాడని చురక అంటించారు.కేసీఆర్ అంటే నమ్మకం, మోదీ, రేవంత్ రెడ్డి అంటే అమ్మకమని తెలంగాణ ప్రజలు గుర్తించారని అన్నారు. హెచ్‌సీయూ భూములని అమ్ముకోనిస్తే రేవంత్ రెడ్డికి పట్టపగ్గాలుండవని హెచ్చరించారు. విశ్వవిద్యాలయాల భూముల అమ్మకం తర్వాత కళాశాలల భూముల అమ్మకానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే, తాము అధికారంలోకి వచ్చాక వాటిని తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు.

# ట్రంప్ సుంకాలు విధించినప్పటి నుంచి ప్రపంచం ఇబ్బంది పడుతోంది: శశిథరూర్

-మొదటి పేజి తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా వివిధ దేశాలపై సుంకాలు విధించినప్పటి నుంచి ప్రపంచం చాలా ఇబ్బంది పడుతోందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. రేపు, ఎల్లుండి అహ్మదాబాద్‌లో ఏఐసీసీ సమావేశాలు జరగనున్నాయి. ఇందుకోసం అహ్మదాబాద్ విచ్చేసిన శశిథరూర్ మీడియాతో మాట్లాడుతూ, అమెరికాతో ద్వైపాక్షిక చర్చల ద్వారా భారత్‌కు ఉపశమనం లభిస్తుందని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.రెండు రోజుల పాటు జరిగే పార్టీ కీలక సమావేశాల్లో దేశంలోని తాజా పరిస్థితులు, పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నట్లు చెప్పారు. ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు అన్ని దేశాలకూ ప్రతికూల వార్తే అన్నారు. ఈ టారిఫ్ అంశం ఎవరికీ అర్థం కావడం లేదని, వీటిని భరించాలని అన్నారు. దీంతో ఇంత చెడు జరుగుతుందని ఎవరూ ఊహించి ఉండరని, ఇంకా భవిష్యత్తులో ఏం జరుగుతుందో అని ఆందోళన వ్యక్తం చేశారు.

# .పదవతరగతి విద్యార్థులకు నర్సింగ్ కోర్సులకి అవగాహన




యర్రగొండపాలెం, ఏప్రిల్ 7 జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాల ఓబులక్కపల్లి. పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు. వృత్తివిద్యలో నైపుణ్యంఅవసరమని హెచ్ ఎమ్. యం కోటేశ్వరరావు తెలిపారు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ యాదిద్య వృత్తి కోర్సులలో. ఆరోగ్యాపరమైన వృత్తికోర్స్ చాలావిలువైనదనిమరియు. సి పి ఆర్ మరియు ఊపిరితితులు పనిచేయువిధానం, గురించి విద్యార్థులకు. అర్ధమాయేవిధంగా చాలాక్లుప్తమగా వివరించారుహాస్పిటలో అవకాశం యిచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు.

# నాలుక రంగు ఇలా ఉంటే ఆ జబ్బులుండటం ఖాయం!



బాక్టీరియా సాధారణంగా నోటిలో నాలుకపై కనిపిస్తుంది. ఎందుకంటే అవి ఎల్లప్పుడూ తేమగా ఉంటాయి. అందువల్ల, అనేక ఆరోగ్య సమస్యలను నివారించడానికి మీ నోరు నాలుకను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దంతక్షయం చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే బాక్టీరియా నాలుకపై కనిపిస్తాయి. మీరు మీ నాలుకను శుభ్రం చేసినప్పుడు, బ్యాక్టీరియా తొలగిపోతుంది. అందువల్ల, దంతక్షయం చిగుళ్ల వ్యాధిని తగ్గించడానికి వాటి వల్ల కలిగే దుర్వాసనను నివారించడానికి ఆరోగ్యకరమైన నాలుకను కలిగి ఉండటం ముఖ్యం. ఇది కాకుండా, నాలుకపై విషపదార్థాలు పేరుకుపోతాయి. కాబట్టి, రోజూ నాలుకను శుభ్రం చేసుకోవడం వల్ల శరీరం నుండి విషపదార్థాలు తొలగిపోతాయి. మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు సమతుల ఆహారం తీసుకోవాలి మీ నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి. ఎందుకంటే దంతాలు ఆహారాన్ని నమలడానికి తినడానికి మనకు సహాయపడతాయి, అయితే నాలుక ఆహారాన్ని రుచి చూడటానికి మనకు సహాయపడుతుంది. నాలుక లేకుండా దేనినీ రుచి చూడటం అసాధ్యం. అయితే, నాలుక యొక్క విధి మనం తినే ఆహారాన్ని రుచి చూడటం మాత్రమే కాదు. మన ఆరోగ్య సమస్యల గురించి చెప్పే శక్తి కూడా నాలుకకు ఉంది. అందుకే మీరు డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు చేసే మొదటి పని మీ నాలుకను పరీక్షించడం. ఎందుకంటే మీ నాలుక రంగు మీరు ఎలాంటి ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారో చెబుతుంది. ఉదాహరణకు, ఎరుపు రంగు నాలుక విటమిన్ లేదా ఇనుము లోపాన్ని సూచిస్తుంది, పసుపు రంగు నాలుక ఇన్ఫెక్షన్ లేదా పేలవమైన పరిశుభ్రతను సూచిస్తుంది నీలం రంగు నాలుక ఆక్సిజన్ లేకపోవడాన్ని సూచిస్తుంది. నాలుక శుభ్రంగా లేకపోతే అది కడుపు ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. మీ నాలుక నల్లగా ఉండి, దానిపై తెల్లని మచ్చలు ఉంటే, అది మీ జీర్ణవ్యవస్థ చెడిపోయిందనడానికి సంకేతం. నాలుక చాలా మృదువుగా ఉంటే అది ఇనుము లోపానికి సంకేతం. మీరు రక్తహీనతతో బాధపడుతున్నారని ఇది సూచిస్తుంది. కొన్నిసార్లు ఈ లక్షణాలు విటమిన్ లోపం వల్ల కలుగుతాయి. అలాంటి సందర్భాలలో, తగినంత పోషకాలు విటమిన్లు తీసుకోవాలి.

## ప్రతి రోజూ పాలకూర తింటున్నారా?



ఆకు కూరల్లో ఎక్కువగా వినిపించే పేరు పాలకూర..ఇది అద్భుతమైన ఆకుకూర. ఐరన్, మెగ్నీషియం ,పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు సమృద్ధిగా నిండివున్న పాలకూరలో మరెన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రెగ్యులర్‌గా పాలకూర తినడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలకూర తినటం వల్ల ఎనర్జీ పెరుగుతుంది. కండరాల పనితీరు మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండె, కళ్ళకు కూడా ఎంతో మేలు చేస్తుంది.పాలకూరలో ఫోలేట్ సమృద్ధిగా ఉంటుంది. దీని వలన కణాల పెరుగుదల మెరుగవుతుంది,ఐచీూ సంశ్లేషణకు అవసరమైన దీ విటమిన్ ఇందులో సమృద్ధిగా ఉంటుంది. తక్కువ కేలరీలు, అధిక పోషక విలువలు కలిగి ఉండటంతో పాలకూర ఆరోగ్య ప్రయోజనాలకు నిలయంగా పిలుస్తారు. పాలకూరలో విటమిన్ కె, ఎ, ఫోలేట్, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి.. విటమిన్ ఎ రోగనిరోధక శక్తిని పెంచి జబ్బుల బారిన పడకుండా రక్షిస్తుంది. ఫోలేట్ గర్భవతులకు, శిశువుల అభివృద్ధికి అవసరం. రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూరలోని ల్యూటిన్ మరియు జియాక్సంతిన్ వలన మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం వంటి కంటిం సంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలకూరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచి, పిల్లలు తరచుగా అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది. పాలకూరలోని ఆక్సీకరణ నిరోధకాలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారిస్తుంది. పాలకూరలో లుటీన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీని వలన వయస్సు సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. పాలకూరలోని పోషకాలు రక్తపోటును నియంత్రించి గుండెకు మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

## ప్రోటీన్ తక్కువైతే శరీరానికి ఎలాంటి సమస్యలు వస్తాయి!



ప్రోటీన్ మన శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం. ఇది కండరాల పెరుగుదల, శక్తి ఉత్పత్తి, రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచేందుకు సహాయపడుతుంది. ప్రోటీన్ తక్కువగా ఉంటే అలసట, జుట్టు రాలడం, చర్మ సమస్యలు, కండరాల బలహీనత వంటి సమస్యలు వస్తాయి. సరైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఈ లోపాన్ని తగ్గించుకోవచ్చు. ప్రోటీన్ మన శరీరానికి అత్యంత అవసరమైన పోషక పదార్థాలలో ఒకటి. ఇది కండరాల నిర్మాణానికి, శక్తిని అందించడానికి, ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. శరీరంలో ప్రోటీన్ తక్కువగా ఉంటే అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇప్పుడు ప్రోటీన్ లోపం వల్ల కలిగే ప్రధాన సమస్యల గురించి తెలుసుకుందాం. ప్రోటీన్ తక్కువగా ఉన్నప్పుడు శరీరానికి తగిన శక్తి అందదు. దీని కారణంగా రోజంతా నీరసంగా అనిపించవచ్చు. చిన్న చిన్న పనులు చేసినా త్వరగా అలసిపోతారు. ముఖ్యంగా శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారికి ప్రోటీన్ లోపం వల్ల తక్కువ శక్తి అందుతుందని గుర్తించవచ్చు. ప్రోటీన్ శరీర కణాల నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే జుట్టు రాలిపోవడం జరుగుతుంది. అలాగే చర్మం మృదువుగా కాక పొడిబారినట్లు అనిపించవచ్చు. చర్మంలో ఉత్పత్తి అయ్యే కొలాజన్ స్థాయి తగ్గిపోవడం వల్ల చర్మం మెరుపును కోల్పోయి ఆరోగ్యంగా కనిపించదు. ప్రోటీన్ లోపం వల్ల గోళ్ల ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది. గోళ్లు సులభంగా విరిగిపోతాయి. కొందరికి గోళ్లపై చిన్న చిట్లింపులు, నరుగు, లేదా అసమాన పెరుగుదల కనిపించొచ్చు. కండరాల పెరుగుదలకు ప్రోటీన్ అనేది చాలా ముఖ్యమైన పోషక పదార్థం. ప్రోటీన్ తక్కువగా ఉన్నప్పుడు కండరాలు బలహీనమై నొప్పులు పెరుగుతాయి. శరీర దృఢత తగ్గిపోవడం వల్ల మామూలుగా ఉండే పనులు కూడా కష్టంగా అనిపించవచ్చు. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ కండరాల నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. శరీరంలో గాయాలు త్వరగా మానడానికి ప్రోటీన్ అవసరం. ప్రోటీన్ తక్కువగా ఉంటే కణాలు త్వరగా పునరుద్ధరించబడవు. చిన్న గాయాలు కూడా త్వరగా మానకుండా ఎక్కువ రోజులు పట్టొచ్చు. ప్రోటీన్ రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచేందుకు సహాయపడుతుంది.



## గుమ్మడి గింజలు ఎక్కువగా తింటే డేంజరా?

గుమ్మడి గింజలు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, ఎక్కువగా తింటే నష్టాలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుమ్మడి గింజలు పుష్కలమైన పోషకాలతో నిండి ఉంటాయి. కానీ అతిగా తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవంటున్నారు. రోజుకు ఎన్ని గుమ్మడికాయ గింజలు తినొచ్చు తెలుసుకున్నారా..? అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. రోజుకు ఒక ఔన్స్ (సుమారు పావు కప్పు లేదా 28 నుండి 30 (గ్రాములు) మోతాదులో మాత్రమే తినమని సిఫార్సు చేస్తుంది. ఇంతకు మించకూడదని గుర్తుంచుకోండి, ఎందుకంటే అలా చేయడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు వస్తాయి. గుమ్మడి గింజలలో ఫ్యాటీ ఆయిల్స్ ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలకు కారణం కావచ్చు. ఈ గింజలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే కడుపు నొప్పికి దారితీస్తుంది. వాటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎక్కువగా తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్ వస్తుంది. వాటిలో కొవ్వు నూనెలు కూడా ఉంటాయి. గుమ్మడి గింజలు ఎక్కువ మోతాదులో తింటే తుమ్ములు, గొంతు నొప్పి, దగ్గు, తలనొప్పి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో క్యాలరీలు ఎక్కువ కాబట్టి ఎక్కువగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. తక్కువ రక్తపోటు ఉన్నవాళ్లు గుమ్మడి గింజలు తినకుండా ఉండటం మంచిది. ఎందుకంటే అవి రక్తపోటును తగ్గిస్తాయి. కొందరిలో అలెర్జీ కూడా ఉంటుంది. చర్మంపై దద్దుర్లు, తామర ఇతర చర్మ సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి వీటిని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. గుమ్మడి విత్తనాలు అతిగా తినటం వల్ల త్వరగా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే.. ఈ విత్తనాలు కేలరీలతో నిండి ఉంటాయి. అధికంగా తింటే అవి బరువు పెరగడానికి కారణమవుతాయి. కాబట్టి, అవసరమైన మోతాదు కంటే ఎక్కువ తినకుండా చూసుకోండి. మీకు ఇప్పటికే రక్తపోటు (హైపోటెన్షన్) ఉంటే, గుమ్మడికాయ గింజలకు వీడ్కోలు చెప్పండి. ఎందుకంటే అవి ప్రకృతిలో యాంటీఆక్సిడెంట్లు, రక్తపోటును తగ్గించేలా చేస్తాయి. అలాగే, ఏవైనా ఆరోగ్య

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

### విభజించి పాలించడమే బిజెపి నైజం

### కుబేరులకు కేంద్రం అండ

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఇచ్చిన పిలుపు మేరకు సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామం నుండి భూపతిపూర్ వరకు సోమవారం సాయంత్రం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికేదక్కుతుం దన్నారు .రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, కార్యక్రమ నియోజకవర్గ ఇన్చార్జి పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ..స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేం దుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకువారినీచైత న్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని అన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఇదే నినాదంతో పాదయాత్ర చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి, గండు సంజీవ్, మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, సామా రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, గాజవేన సదయ్య, కదర్ల శ్రీనివాస్, అరే సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 8వకాలనీ లోని రేషన్ షాప్ లను సందర్శించిన బిజెపి నాయకులు



**అగ్నిదారన్యూస్ 8** ఇంక్లైన్ కాలనీ 8వకాలనీ,18వ డివిజన్ లోని రాయమల్లు సెట్ రేషన్ షాపుని సందర్శించిన నాయకులు రాజు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఘరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద రేషన్ కార్డు దారులకు రాష్ట్రప్రభుత్వం ఇస్తున్న 6కిలోల సన్న బియ్యంలో 5 కిలోలు బీజేపీ ప్రభుత్వం ఇస్తున్నవే అని,దాదాపు 2కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు.కానీ ఇపుడున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని,కాంగ్రెస్ మన రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ఎక్కడికక్కడ,ప్రశ్నించాలన్నారు.అన్ని రేషన్ షాప్ దుకాణాల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫోటోలని పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ, జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకులశశికుమార్,శ్రీనివాస్,దాసరిశ్రీనివాస్,వెంకటి,లింగంనాయక్,పాషా,నాగేందర్,కువ వార్,ఓదెలు,పూర్ణ పాల్గొన్నారు.

# కొట్టె ప్రసాద్ కుటుంబానికి రెండు లక్షల చెక్కును అందజేసినఎఫ్ఎసి అరుణ శ్రీ

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్ బి ఐ లైఫ్ భీమాసంస్థజారీచేసినరూ 2.00లక్షలచెక్కును రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలోఅందజేశారు. ఈ సంధర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంద్వారా అమలవుతున్నఈ బీమాపథకాలలో పారిశుద్ధ్య కార్మికులు,ఆర్ పి లు ప్రతి ఒక్కరూచేరాలని అన్నారు. దురదృష్టవశాత్తు వ్యక్తి మరణించినప్పటికీ బీమాసొమ్ముఆదుకుంటుందని అన్నారు. మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు.ఈ సంధర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్ ,బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరి ంచారు . ఏడాదికి రూ 436 చెల్లిస్తే రూ 2 లక్షల భీమా తో పాటు మరో రూ 20 అదనంగా చెల్లిస్తే రూ 2 లక్షల ప్రమాద బీమాకూడా వర్తిస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్కుమారస్వామి,సిబ్బంది వసుధ, శంకర్ , పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,మంథని లింగయ్య ,రాయ మల్లు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

2. స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందన లో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు మెప్మా ఆర్ పి లతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించినదున ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** 31వ డివిజన్ శివాజీనగర్ లో జరిగిన కార్యక్రమానికి గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనాలి రాజ్ ఠాకూర్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేయాలని ధనా పేద తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలని ఆకాంక్షతో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని. అంతేకాకుండా రామగుండం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజల కోసం నిత్యం కష్టపడుతూ సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా చూస్తున్నారని ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని యువతకు ఉపాధి మార్గాలు చూపాలని పవర్ ప్లాంట్ తీసుకురావడం జరిగిందని తెలియజేశారు వ్యాపార కేంద్రంగా మార్చాలని నగరంలో ఇరుకున ఉన్న రోడ్లతో జనం ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేస్తూ నగరాన్ని సుందరంగాతీర్చిదిద్దుతున్నారు పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తేవడమే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యే విధంగాచూస్తున్నారని, రామగుండం ప్రజలు ఎమ్మెల్యే కిఅండగానిలవాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో కాలువ లింగస్వామి, రామాలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్, అడ్డాల స్వరూప రామస్వామి, ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్ బాబు, గడ్డం శేఖర్, డివిజన్ అధ్యక్షులు యాకూబ్, మిట్ట తిరుపతి, బొంతల లచ్చన్న, చొప్పరి శ్రీనివాస్,కల్వల అరుణ్, బాబు జానీ, గడ్డం వెంకటేశ్వర్లు,రాజు, రాజేష్, శ్రావణ్ అరుణ్ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ తోపాటు డివిజన్ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణోత్సవం సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు



### ఆట పాటలతో అలరించిన కళాకారులు..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 7 :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి యాపల్ ఏరియాలో గల శ్రీ కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళోత్సవం - 2025 కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ముందుగా అతిథులంతా కలిసి, నటరాజ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.శిఖర ఆర్ట్స్ అధినేత, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పులేటి నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ శ్రీరామ నవమిని పురస్కరించుకొని, ప్రతి ఏటా ఇలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.మట్టిలో మాణిక్యాల్లాంటి కళాకారులు మందమర్రి లో ఉన్నారని వీరంతా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కళాకారులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ రాముడి భక్తి గీతంతో ప్రముఖ గాయకుడు బాలు ప్రారంభించగా కోల్ ఇండియా కళాకారుడు సాధనవేణి ప్రభాకర్ ఆర్కెస్ట్రా బృందం పాటలు, శ్రీ సాయి నాట్య కళానిలయం అశ్విని బృందం, ఆసం కళ్యాణ్ బృందం, ఏబిసిడి డాన్స్ అకాడమీ, యూట్యూబర్ సమీరా బృందం కళాకారులు పూసాల బ్రింద, బుక్యా హరిత, ప్రదర్శించిన జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి. జబర్దస్త్ ఫేమ్ ప్రముఖ మిమిక్రి కళాకారుడు గౌరేష్ చేసిన మిమిక్రీ ప్రేక్షకులను అలరించింది. అనంతరం కళాకారులను నిర్వాహకులను కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, కాంగ్రెస్ నో సీనియర్ నాయకులు మంద తిరుమలరెడ్డి, యువ నాయకుడు రాయబారపు కిరణ్, శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటి గౌరవ అధ్యక్షుడు బొద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు సంగార్తి సంతోష్, సీనియర్ కళాకారులు రాకం సంతోష్, కొండపర్తి సది,ఎర్రవేణి రమేష్ , అంతరుపుల మధు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ ను గ్రామ పంచాయతిగానే కొనసాగించండీ



### రామగుండం ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని ఆ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.సోమవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ అర్షనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.గ్రామస్థుల తీర్మాణం మేరకు రామగుండం కార్పోరేషన్ వీలీనంకాకుండా నూతనంగా ఏర్పడిన అంతర్గాం రూరల్ మండలంలోనే లింగాపూర్ గ్రామాన్ని కొనసాగించాలని కోరారు.నూతనంగా ఏర్పడిన అంతర్గాం మండలంలో ఉన్న తమ గ్రామం లింగాపూర్ జనాభా 3500,గ్రామంలోని భూములన్నీ మేడిపల్లి ఓసిపిలో కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,కూలి పని చేసుకుంటే తప్ప పూట గడవని పరస్థితిలో ఉన్నామని,ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసుకొని బతుకుతున్నామని వాపోయారు.లింగాపూర్ ను రామగుండం కార్పోరేషన్ లోవిలీనం చేస్తే ఇంకా అధ్వాన్నంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పోరేషన్ విలీనం చేస్తే కార్పోరేషన్ అధికంగా పన్నుల భారం మరింత పెరిగి గ్రామస్థులపై ఆర్థికభారం పడుతుందని గుర్తు చేశారు.లింగాపూర్ గ్రామ ప్రజల ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని కుందనపల్లి గ్రామ పంచాయతిగానేకొనసాగించాలని,కార్పోరేషన్ లో విలీనం చేసే ఆలోచనను మానుకోవాలని,ఎం.పి.టి.సి. పరిధిని విడదీయకుండా లింగాపూర్ గ్రామాన్ని కూడా యధావిధిగా గ్రామ పంచాయతిగాకొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎంపిటిసి కందుల సత్తయ్య,ఇరికిల్ల పద్మ,శంకరయ్య,అర్మనపల్లి రాజు,నిమ్మరాజుల సాగర్,రాజయ్య,విజయమ్మ,పద్మ,అర్షనపల్లి శ్రీకాంత్,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఉన్నారు.

# వివేకవర్ధిని కళాశాలలో వీడ్కోలు వేడుకలు..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 7:** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో హుషారెత్తించిన నృత్యాలతో మంచిర్యాల వివేకవర్ధిని పీజీ % డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశాన్ని సోమవారం మందమర్రి పట్టణంలోని, సాయిమిత్ర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారీ మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.నిరంతర కృషి క్రమశిక్షణతోనే విజయం సాధించవచ్చుని,ఓర్పు అంకితభావంతో కష్టపడి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని విద్యార్థులను చైతన్యపరిచి వారి భవిష్యత్తుకు ఆశీస్సులు అందించారు.కోల్ బెల్ట్, పారిశ్రామిక ప్రాంతమైన మంచిర్యాల జిల్లాలో వివేకవర్ధిని పీజీ % డిగ్రీ కళాశాలలో అత్యుత్తమమైన విద్యతో పాటు విద్యార్థికి ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాన్ని, అత్యుత్తమైన ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలతో ఈ సమావేశంలో.. హుషారెత్తించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,అధ్యాపకులు సతీష్,రాజేష్,శారీన, శ్రీలేఖ,సమీర్, చైతన్య,రాజేష్ వంశీ,చిరంజీవి,పవిత్ర,నేహా,కీర్తన,తాజ్ బాబా కళాశాల యాజమాన్యం,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# 985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు

**ఏదుల రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి లింకు కెనాల్ ఏర్పాటు**

**నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు**

**పదివేల కోట్లతో నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం**

**మీ బిడ్డగా పని చేస్తా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తా**

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి నియోజకవర్గంలో త్వరలోనే రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి పేర్కొన్నారుసోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్, సి ఎమ్ ఆర్ ఎఫ్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని,సమవుజ్జి గురించి మాట్లాడేవారు అవినీతిలో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారంచుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పదివేల కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.నియోజకవర్గంలో పలు మండలాలలో 30 పడకల ఆసుపత్రులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయ లక్ష్యంతో సొంత భవనాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారుఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు

ప్రతి నిరుపేద సైతం సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యాన్ని పొందాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారుమహిళా అభ్యున్నత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందని ఇందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల బలోపే దానికి సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ఆర్టీసీ బస్సుల కొనుగోలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు,గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులతో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలనునిర్మించబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207మంది లబ్ధిదారులకు 2,07,24,012 కోట్లరూపాయల విలువగల చెక్కులను అందజేశారుఅదేవిధంగా 791 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 2,07,63000 విలువగలచెక్కులను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సి ఎమ్ ఆర్ ఎఫ్ లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కె.సి.ఆర్ వల్లే తెలంగాణకు స్వేచ్ఛ,స్వపరిపాలన సిద్ధించింది

**ప్రజా సంక్షేమమే పరమావధిగా కె.సి.ఆర్ పాలన సాగింది**

**బి.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా: :** కె.సి.ఆర్ నాయకత్వములో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది.భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు నిరంజన్ రెడ్డిదిశ నిర్దేశం చేస్తూరజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామగ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను,ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు.25ఏండ్ల బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరుకున్నారు. తెలంగాణ ఆస్తి కె.సి.ఆర్ అని 14 ఏండ్ల ఉద్యమ చరిత్ర ,10 ఏండ్ల అధికారంలో తెలంగాణ కె.సి.ఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కె.సి.ఆర్ విలువ బి.ఆర్.ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు. 20రోజులలో నాయకులు మండల,గ్రామ సమావేశాలు పార్టీ పతాక అవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలోపాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు రజతోత్సవ సభవిజయవంతం తోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతు బంధు రైతు రుణ మాఫీ రైతు భరోస,మహిళలకు 2500,తొలంబంగారం,నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలని అన్నారు.రజతోత్సవ సభవిజయవంతం తో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని సకల జనులు బి.ఆర్.ఎస్ వైపు చూస్తారనినిరంజన్ రెడ్డి అన్నారునియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, చంద్రశేఖర్ నాయక్,కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పట్టణపార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,దిలీప్ రెడ్డి,వనం.రాములు,రాళ్ళ. కృష్ణయ్య,మాణిక్యం,వేణుయాదవ్,వెంకటస్వామి,మాజీప్రజాప్రతినిధులు రఘుపతి రెడ్డి, బోర్ల.భీమయ్య,కృష్ణా నాయక్, లక్ష్మమా రెడ్డి, కర్రేస్వామి, రాజశేఖర్,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి , సమద్,స్టార్.రహీమ్, ఇమ్రాన్,హేమంత్ముదిరాజ్ ,సూర్యవంశం.గిరి జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము,సునీల్ వాల్మీకి మహిళా నాయకురాలు నందిమల్ల.శారద,నాగమ్మ,జమ్ములమ్మ, సాయిలీలా,కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్దశ

**పెదపాడు గ్రామంలో గిరిజనాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి**

**ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ**







**అల్లూరి సీతా రామరాజు జిల్లా, దుంబ్రి గూడ, ఏప్రియల్ 7**

గిరిజన గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా, దుంబ్రిగూడ మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్లతో పాటు పాఠశాలలు, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంతో గిరిజన గ్రామాలకు మహర్దశ పట్టనుంది. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా చాపరాయి నుంచి పెదపాడు వరకు 2.2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

**12 సమస్యలు.. ఆరు నెలల గడువు**

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం పెదపాడు గ్రామస్తులతో పవన్ కళ్యాణ్ ముఖాముఖీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన శ్రీమతి పాంగి మాధురి (మ్యాగీ) అనే మహిళ సౌకర్యాలు లేక తాము పడుతున్న ఇబ్బందులు గ్రామస్తుల తరఫున శ్రీ పవన్ కళ్యాణ్ కు తెలియజేస్తూ అర్జీ సమర్పించారు. గ్రామానికి ప్రధాన సమస్య అయిన రహదారి నిర్మాణంతోపాటు చాపరాయి గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో గడ్డ పొంగితే రెండు, మూడు వారాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయని వాపోయారు. వాటితోపాటు తాగు నీరు, పాఠశాల భవనం నిర్మాణం, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణంతో పాటు లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, సెల్ టవర్ నిర్మించాలంటూ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పెదపాడు గ్రామస్తులు కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కోరిన 12 అభివృద్ధి కార్యక్రమాలను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు స్పష్టం చేశారు. ఓట్లు వేసినా వేయకపోయినా గిరిజనులకు అండగా నిలబడడం మన బాధ్యత అని అడగగానే నిధులు విడుదల చేశారు.

పోరాట యాత్ర సమయంలో కురిడి గ్రామానికి కాలినడకన వెళ్లడం వల్ల గిరిజనులు పడుతున్న కష్టం తెలిసిందని.. అప్పుడే గిరిజన గ్రామాల అభివృద్ధికి నా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

**మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు..**

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు పెదపాడుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కు స్థానిక గిరిజనులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గ్రామ శివారుకి ఎదురువచ్చిన గిరిజన మహిళలు మా కష్టాలు తీర్చే మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు అంటూ గిరిజన తెగకు చెందిన కోది భాషలో పాటలు పాడుతూ.. హారతులతో స్వాగతం పలికారు. ప్రకృతి ఒడి నుంచి సేకరించిన పూలతో దండలు చేసి ఆయనకు వేశారు. గ్రామ శివారు నుంచి పెదపాడు మహిళలు సంప్రదాయ థింసా నృత్యంతో గ్రామంలోకి ఆహ్వానించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారితో పాటు కాలనడకన పెదపాడుకు చేరుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



**గిరిజన ఉత్పత్తుల పరిశీలన**

గ్రామ పర్యటనలో భాగంగా గిరిపుత్రులు తమ ప్రాంతంలో సేంద్రీయ పద్ధతిలో పండించే గిరిజన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. చింతపండు, పనస, అడ్డకాయ పిక్కలు, శనగకాయలు, చేమగడ్డలు, జీడి పిక్కలతో పాటు చిరు, కాఫీ గింజలను పరిశీలించారు.

**గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ**

పెదపాడు గ్రామ పర్యటనలో భాగంగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులతో ముచ్చటించి వారికి పుస్తకాలు, స్వీట్లు పంచారు. మినీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు, రాగిపిండి, వేరుశనగ చిక్కీ, బాలామృతం, ఎండు ఖర్జూరంతో కూడిన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలసి మొక్కలు నాటారు.

**కురుడి గ్రామస్తుల కృతజ్ఞతలు**

ప్రజా పోరాటయాత్ర సమయంలో తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తు పెట్టుకుని మరీ సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని కురిడి గ్రామస్తులు కలిసి.. ధన్యవాదాలు తెలియజేశారు. పోరాట యాత్రలో పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చిన గిరిజన మహిళ శ్రీమతి రాములమ్మను చూడగానే గుర్తుపట్టి ఆప్యాయంగా పలుకరించి హత్తుకున్నారు. ఇన్నేళ్లు గడచినా తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా పలుకరించడంతో కురిడీ గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు. పోరాట యాత్ర సమయంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటున్న చిట్టిబాబు అనే యువకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలవగా తన వంతు ప్రోత్సాహం అందించారు. సోమవారం పెదపాడు గ్రామంలో చిట్టిబాబు పవన్ కళ్యాణ్ ను కలిసి ఇటీవల థాయ్ ల్యాండ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తానుసాధించిన విజయాలను ఆయనకు వివరించారు.

**చాపరాయి గెడ్డలో నడుస్తూ.. సమస్యలు వింటూ..**

పెదపాడు నుంచి తిరుగు ప్రయాణంలో పోతంగి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల ప్రజలు పవన్ కళ్యాణ్ ను కలిసి సమస్యలపై అర్జీ ఇచ్చారు. చంపపట్టి గెడ్డ మీద ఉన్న బ్రిడ్జి హుదూద్ తుపాన్ సమయంలో ధ్వంసం అయ్యిందని, ఇప్పటి వరకు పునర్నిర్మాణం చేపట్టలేదని చెప్పారు. గెడ్డ పొంగినప్పుడు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, గర్భిణులు, ఆనారోగ్య పీడితులను అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులతో పాటు చాపరాయిలో నడుస్తూ ఆయా గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**అడ్డాకుల టోపీ ధరించి.. కోది భాషలో ప్రసంగించి...**

గిరిజన గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆద్యంతం అడవి బిడ్డలతో మమేకం అయ్యారు. గిరిజన సంప్రదాయ కోదీ భాషలో పెదపాడు గ్రామస్తులు స్వాగత సత్కారాలు చేయగా, శ్రీ పవన్ కళ్యాణ్ గారు కూడా కోదీ భాష తెలుసుకుని.. అదే భాషలో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్య పరిచారు. కోదీ భాషలోనే పెదపాడు, కురిడీ గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కోదీ భాషలోనే వారు తన ఎదుట ఉంచిన 12 సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు మండుటెండలో తనకు స్వాగతం పలికేందుకు వచ్చి.. తనతోపాటు నడిచిన అలసిన గిరిజన మహిళలకు వాహన శ్రేణి నుంచి తాగునీటి సీసాలు తెప్పించి స్వయంగా అందజేశారు. పెదపాడుకు చెందిన గిరిజనుడు అడ్డాకులతో స్వయంగా కుట్టిన టోపీని పవన్ కళ్యాణ్ కు అలంకరించారు.

ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన తీరుని పరిశీలించారు. త్వరలో నూతన పాఠశాల నిర్మిస్తానని హామీ ఇచ్చి వారికి తమాషా పిట్టకథల పుస్తకాలు, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బాలా నాయక్ జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ శ్రీ దొన్ను దొర జనసేన నాయకులు వంపూరు గంగులయ్య చెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి








### -: వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, ఏప్రిల్ 07 : : ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా ఏపీడీలు, ఎంపీడీవోలు, ఏపీఎం, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలన్నారు. సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్ కు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, తక్కువ ఉన్నచోట ఎంపిడిఓలు, ఏపీఓలతో డ్వామా పిడి సమీక్ష నిర్వహించి వారం, పది రోజుల్లోగా కేటాయించిన లక్ష్యాలను చేరుకునేలా చూడాల న్నారు. బొమ్మనహాల్, వజ్రకరూ రు, ఉరవకొండ, విడపనకల్లు, తదితర మండలాల్లో ఉపాధి పనులలో పలు అంశాల్లో పురోగతి తక్కువగా ఉందని, సంబంధిత అధికారులు వ్యక్తిగ ˇతంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ఉపాధి పనుల్లో పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాల న్నారు. యావరేజ్ వేజ్ 307 రూపాయలకు చేయడం జరిగిందని, రోజువారి వేతనం 307 రూపాయలు వచ్చేలా కూలీలకు ప్రతి ఒక్క సిబ్బంది మార్కింగ్ ఇచ్చి పనులు కేటాయించాలన్నారు. ఉపాధి పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, అడిషినల్ పిడి సుధాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిపిఓ నాగరాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి.







### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురము, ఏప్రిల్ 07 : : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 392 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో 89% అర్జీలు పరిష్కరించామన్నారు, రాబోవు రోజులలో స్వయంగా కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్ గారు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్స్, రీ పిటిషన్ గా ఉన్న వాళ్ల ఇంటికి లేదా పొలానికి వెళ్లి పరిశీలించి దానిని పరిష్కరిస్తామన్నారు. మరియు రాండంగా పిటిషనర్ల ఫోన్ నెంబర్ తీసుకుని వాళ్లకు ఫోన్ చేసి ఎలా జరిగిందని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ సెక్రటరీలు, వార్డు అసిస్టెంట్లు పి జి ఆర్ ఎస్ పై ఫీడ్బ్యాక్ కూడా తీసుకుం టున్నారు. ఇది కంటిన్యూ ప్రాసెస్ అన్నారు.ఈ కార్యక్ర మంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి,ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఫిష్ రీస్ డిడి శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రూ.13 కోట్లతో నాబార్డు కింద రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

**-: రాష్ట్ర ఆర్థిక % ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

ఉరవకొండ, ఏప్రిల్ 07 : : జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన జిల్లా రహదారుల అభివృద్ధికి నాబార్డు నిధుల కింద రూ.13 కోట్లు మంజూరు కావడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక %ఉ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తెలిపారు. తమ కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారుల అభివృద్ధిలో భాగంగా మూడు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రధాన జిల్లా రహదారి అయిన ఉరవకొండ మార్కెట్ యార్డ్ నుంచి కనేకల్ రోడ్డు వయా వెలగొండ రోడ్డు, ఉరవకొండ టౌన్ లిమిట్స్ వరకు 3 కిలోమీటర్ల రహదారికి 4 కోట్ల రూపాయల నిధుల మంజూరయ్యాయని తెలిపారు. ప్రధాన జిల్లా రహదారి అయిన ఉరవకొండ నియోజకవర్గంలోని గుండ్లపల్లి క్రాస్ నుంచి గోళ్ల వయా బెలుగుప్ప, వెంకటాద్రిపల్లి రోడ్డు 0/0 నుంచి 26/0 వరకు 20.30 కిలోమీటర్ల రహదారికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రధాన జిల్లా రహదారి అయిన ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని విడపనకల్ నుండి గడేకల్ వరకు కిమీ 0/0 నుండి 8/8 వరకు 8.40 కిలోమీటర్ల రహదారి మెరుగుదలకు 3

## స్వయంగా అర్జీదారుని ఇంటికెళ్లి ఫీడ్బ్యాక్ తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





అనంతపురము, ఏప్రిల్ 07 : : అనంతపురము పట్టణంలోని 41వ వార్డులోని యువజన నగర్ లో అర్జీదారుడు సాయి సంపత్ కుమార్ ఇంటికి వెళ్లి పిజిఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఫీడ్బ్యాక్ తీసుకొన్నారు. ఈ సందర్భంగా మీ సమస్య తొందరగా పరిష్కరించారా లేదా, అధికారుల ప్రవర్తన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుడు మాట్లాడుతూ సమస్యను పరిష్కరిస్తూ ఎండాస్మెంట్ ఇచ్చారు, కానీ ఇంకా తొందరగా పరిష్కరించి ఉంటే బాగుండున్నారు. స్థానిక సమస్యలు డ్రైనేజీపై కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పిజిఆర్ఎస్ సర్వేపై జిల్లా కలెక్టర్ ఎంప్లాయ్ మొబైల్ యాప్ నందు వివిధ సర్వేలు వర్క్ ఫ్రం హెూం, అప్డేట్ ఈకైవేసి, అప్డేట్ మొబైల్ నెంబర్, రైస్ కార్డు ఈకైవేసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, వీఆర్వో పద్మజ, వెల్ఫేర్ సెక్రెటరీ విమల పాల్గొన్నారు'

## ఈనెల 8వ తేదీన విడపనకల్లులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ



**-: ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలను స్వీకరించనున్న రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**-: విడపనకల్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**-: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురము, ఏప్రిల్ 07 : : ఈనెల 8వ తేదీన మం గళవారం విడప నకల్లులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని విడపనకల్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ విషయమై విడపనకల్లు మండలంలోని ప్రతి పౌరుడికి తెలిసేలా సంబంధిత గ్రామాల్లో టాం-టాం కొట్టి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి పిటిషనర్‌కు రసీదు ఇవ్వాలన్నారు. సంబంధిత అధికారులు నాణ్యతతో, సకాలంలో ఫిర్యాదులు/అభ్యంతరాలను పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయంలో ఇంటర్నెట్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, షామియానాలు మరియు ఇతర స్టేషనరీ వంటి అవసరమైన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విడపనకల్లు మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమయపాలన కు అధికారులు దూరం....అమలు కానీ కలెక్టర్ ఆదేశాలు





దొరవారిసత్రం ):- ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతిష్టాత్మకంగా నిర్వహించి,ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతోంది.ఈ క్రమంలోనే దొరవారిసత్రం మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులు సమయ పాలనకు దూరమయ్యారు.ఈ కార్యక్రమ ప్రధాన నిర్వాహక మండల స్థాయి అధికారులు 9-25 నిమిషాలు అయినా కాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. జిల్లా పాలనాధికారి వెంకటేశ్వర్ ఆయా మండలాల పరిధిలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అధికారులు అందుబాటులో ఉండే ప్రజా ఫిర్యాదులు స్వీకరించాలన్న ఆదేశం,మండల పరిధిలో జరిగిన గ్రీవెన్స్ డే అందుకు భిన్నంగా సాగింది.సర్వేయర్, ఆర్ ఐ, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే ఉదయం 9 గంటలకే కార్యాలయానికి హాజరై ఉండగా,విద్య, వైద్యం,ప్రజా పరిషత్, ఉపాధి హామీ,విద్యుత్, హౌసింగ్,రక్షణ,ఇరిగేషన్,ఆర్డబ్ల్యూఎస్,పి ఆర్,ఆర్ అండ్ బి,శాఖకు సంబంధించి ఏ అధికారి సమయపాలనకు హాజరు కావడం లేదు.ఆ శాఖకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు ఆ సమస్య ఎవరికీ చెప్పుకోవాలో ఫిర్యాదు దారులు తికమక పడుతున్నారు.ఒకవేళ ఆలస్యంగా వచ్చిన మన సమస్యలు ఏమి వస్తాయిలే,వస్తే ఆఫీసు వాళ్లే చూసుకుంటారు అన్న ధోరణిలో హాజరైనట్లు సంతకాలు పెట్టి సమయపాలన ముగియకముందే వెళ్ళిపోతున్నారు.వచ్చిన ఫిర్యాదుదారులు శాఖ సంబంధమైన సమస్యకు సమాధానం దొరకక నిరుత్సాహంగా వెన్ను తిరుగుతున్నారు.అధికారులు కొందరు ఇది సాధారణ కార్యక్రమమే కదా మనం వెళితేనేమి,వెళ్లకపోతే నేమి అన్నట్లుగా గ్రీవెన్స్ డే కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలుస్తోంది. ఇలాంటి అధికారులపై సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ ప్రధాన అధికారి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం లేదనే అభియోగాలు కూడా ఉన్నా యి.జరగబోవు గ్రీవెన్స్ డే లోనైనా అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించి ప్రభుత్వ ఆశయం నెరవేరే విధంగా సహకరించాల్సిన ఆవశ్యకత కూడా ఎంతైనా ఉంది.

# పోలీసు రక్షణ కోరిన ప్రేమజంట



మదనపల్లె, ఏప్రిల్ 7కులాంతర వివాహం చేసుకున్న ఓ జంట తమ పెద్దల నుంచి రక్షణ కల్పించాలంటూ సోమవారం తాలూకా పోలీసులను ఆశ్రయించారు. మదనపల్లె మండలం పెంచుపాడు పంచాయతీ కట్టుబావికి చెందిన కిరణ్(24)కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అలాగే మండలంలోని మాలేపాడు పంచాయతీ ఎగువ దొనబైలుకు చెందిన మమత(22)డిగ్రీ పూర్తిచేసి ఇంటివద్ద ఉంటోంది. ఈనేపథ్యంలో వీరిద్దరూ నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. అయితే కులాలు వేరుకావడంతో ప్రేమపెళ్లికి ఇరువురి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. దీంతో నాలుగురోజుల కిందట ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరుపతిలో వివాహం చేసుకున్నారు. అనంతరం రక్షణ కల్పించాలంటూ తాలూకా పోలీసులను ఆశ్రయించారు. ఈక్రమంలో ఇద్దరూ మేజర్లు కావడంతో పెద్దలకు కౌన్సెలింగ్ ఇచ్చి జంటకు రక్షణ కల్పించినట్లు పోలీసులు చెప్పారు.

# జై బాపు, జై భీమ్, జై సవిధాన్ పాదయాత్ర



పోతంగల్7( : పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో జై బాపు, జై భీమ్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ, కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు తూట్లు,పొడుస్తుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు, కాబట్టి రాజ్యాంగం మరియు మహాత్మా గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలను దేశ ప్రజలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజల అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల శంకర్, ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, ఉమ్మడి మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాంద్ పాషా,, మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి జై బాపు, జై భీమ్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టడం జరిగింది.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా స్థాపించిన పార్టీ భారతీయ జనతా పార్టీ









## గూడూరు అర్బన్ మండల పార్టీ బిజెపి అధ్యక్షులు దయాకర్.గూడూరు,

ఏప్రెల్ 7,దేశ రక్షణే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం అంకితమై, కోట్లాది కార్యకర్తల సంఘీభావంతో ప్రపంచంలోని అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ అని గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు కే దయాకర్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు అర్బన్ పార్టీ కార్యాలయంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకునివేడుకలను నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో భారతీయ పార్టీ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ కీర్తిశేషులు దివంగత ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి, ఎల్ కే అద్వానీ లు భారతీయ జనతా పార్టీని ఏర్పాటుచేసి వారి ఆశయాలుకు అనుగుణంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నితిన్ గడ్కారీ, అమిత్ షాలు పార్టీని ప్రపంచంలోనే అన్ని పార్టీల్లో కల్లా ముందంజలో ఉండే విధంగా తీసుకెళ్తున్నారని కొనియాడారు. గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని గుర్తు చేస్తూ పార్టీ వ్యవస్థాపకులు అద్వానీ, అటల్ బీహార్ వాజ్పేయిలు సేవలు దేశానికి మరువలేవన్నారు. గూడూరు అర్బన్ మండల మాజీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ దేశ సేవకు అంకితమైన పార్టీ భారతీయ జనతా పార్టీ అని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం దేశ రక్షణ ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన సాగిస్తున్నారని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతీయ జనతా పార్టీ నిలుస్తుంది అన్నారు.గుంజి శ్రీనివాసరావు, సురేష్ బాబు, కే నరేంద్ర, జీవీ నాయుడు, పరుచూరి బాలకృష్ణ గౌడ్, ఎం రవీంద్రబాబు, ఈరి బోయిన వెంకటేష్ యాదవ్, ఎం సునీల్ కుమార్, సిహెచ్ నిరంజన్, గుంజి ప్రేమ సుందర్, సిహెచ్ శివ, ఏ అమర్నాథ్, రావుల సీనయ్య గౌడ్, వై సిద్ధారెడ్

# డెహ్రాడూన్ లో చింతన్ శివిర్ సదస్సులో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి







టంగుటూరు : ఎస్సీ ల విద్య,ఆర్థిక,సామాజిక సాధికారికత అంశాలపై ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సదస్సుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు.కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్ లో (ఏప్రిల్ 7,8) సోమ,మంగళ రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు.ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు హాజరయ్యారు.మొదటి రోజు సమావేశంలో దివ్యాంగుల సంక్షేమం,ఎస్సీ విద్యార్థులకు పోస్టుమెట్రిక్,ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్పులు,ఎస్సి హాస్టళ్ల నిర్మాణం,మరమ్మతులు,ప్రధానమంత్రి యంగ్ ఎచీవర్స్ స్కాలర్షిప్ అవార్డ్స్ వైబ్రంట్ ఇన్ ఇండియా పీఎం అజయ్,అటల్ వయో అభ్యుదయ యోజన పధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన,తదితర అంశాలపై ప్రజెంటేషన్ మరియు చర్చ జరిగింది.వీటితో పాటు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీ రక్షణ చట్టం అమలు,హిజ్రాల సంక్షేమంపై ప్రజెంటేషన్ మరియు చర్చ జరిగింది.

# మొక్కుబడిగా ఫోటోకి పరిమితమైన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



దొరవారిసత్రం (గోపాల్):- ప్రభుత్వం ప్రాముఖ్యమైనదినాల నుపురస్కరించుకొని పలు ర్యాలీలు,అవగాహన కార్యక్రమాలు,చైతన్య యాత్రలు,సమావేశాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అయితే సోమవారం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం అందరికీ తెలిసిందే.ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భారీ ర్యాలీ, అవగాహన కార్యక్రమాలతో నిర్వహించాల్సిన ఆరోగ్యశాఖ నామమాత్రంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే దొరవారిసత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 60 మందికి పైగా ఆరోగ్య సిబ్బంది పనిచేస్తున్న మొక్కుబడిగా బ్యానర్ పెట్టి ఫోటోకి పరిమితమైంది.అత్యధికంగా ఏఎన్ఎం,ఆశ వాలంటీర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా పదిమంది సభ్యులతో ఫోటో కే పరిమితమైంది.ర్యాలీ కానీ,అవగాహన కార్యక్రమం కానీ చేపట్టిన దాఖలాలు కనిపించలేదు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి,ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించకపోవడం శోచనీయం ఇలాంటి కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం కార్యక్రమాలు విజయవంతం కాలేకపోతున్నాయి. ఇకనైనా ఆ శాఖ అధిపతులు ఆరోగ్య శాఖలో పని చేస్తూ ప్రణాళిక బద్ధంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించకపోవడంతో ప్రజలండి విమర్శలు వినవస్తున్నాయి.

# ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలి.

## పెద్దపల్లిలో శాంతి ర్యాలీ.



ఏప్రిల్ 07 : ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలని పాస్టర్ సుదర్శన్ కోరారు. పెద్దపల్లి పట్టణంలోని పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి సందర్భంగా సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇటు తెలంగాణ ప్రభుత్వం, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలన్నారు. పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మతం కన్నా మానవత్వం ఉన్నవాడని, అనాధ పిల్లలను అక్కున చేర్చుకొని విద్యను నేర్పించి వివాహాలు చేశాడన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, ఉద్యోగస్తులుగా మార్చాడని, వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడానికి కృషి చేశాడని తెలిపారు. కుల నిర్మూలనకు కృషి చేస్తూ, మనిషిని మతం దృష్టితో చూడకుండా మనిషిని మనిషిలా చూడాలని హితబోధ చేసేవాడన్నారు. ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలి నిర్వహించి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, కృష్టియన్లు పాల్గొన్నారు.

# పౌర స్పందన లో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలి



రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందన లో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు మెప్మా ఆర్ పి లతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించిన%శీ%దున ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు.

# మన ఆలోచన సాధన సమితి (మాస్) పోస్టర్ ఆవిష్కరణ

**అగ్నిద్వారన్యూస్ కరీంనగర్/ గోదావరిఖని :** కరీంనగర్ లోని పద్మశాలి భవన్ లో విలేకరుల సమావేశంలో మన ఆలోచన సాధన సమితి (మాస్)వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు హాజరై మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీలందరూ ఈ నెల 15 జరిగే మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని 5000 మందితో బీసీలను ఐక్యం చేయుటలో మన ఆలోచన సాధన సమితి యొక్క ప్రత్యేకత అందరిని ఒక తాటి పైకి తీసుకురావడానికి ఒక కార్యాచరణ ఎన్నో బిసి సంఘాలు వచ్చినాయి కానీ మన ఆలోచన సాధన సమితి రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తాయని అందరినీ కలుపుకొని పనిచేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు అనంతరంఆవిర్భావసభసంబంధించిన గోడపత్రికను వివిధ కుల సంఘాల పెద్దలతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ దొంత ఆనందం, మెతుకు సత్యం ,డాక్టర్ వెంకట్ యాదవ్, వేముల రామ్మూర్తి,పి కృష్ణమూర్తి, ఆవుల రాజేష్ యాదవ్, సత్యనారాయణ, కామని రాజేశం, ధనుంజయ్, స్వామి, పరుశురాములు, చంద్రశేఖర్ యాదవ్, గాలిరమేష్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విగ్రహానికి విరాళం అందజేత

## ఉప్పల చారి ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం సంఘాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకు సహాయం చెయ్యాలని మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ఆద్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి తాజా మాజీ జడ్పీటీసీ తెలంగాణా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించడం జరిగింది.వెంటనే స్పందించి 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో, నాగరాజు గౌడ్, సురేష్ గౌడ్, పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్ ముందస్తు అరెస్టు



## పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ సబ్సిడీ రుణాలు విడుదల చేయాలి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు. వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# ఏప్రిల్ 20 న సమ్మె సన్నాహక సదస్సు జయప్రదం చేయండి

## ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు తోకల రమేష్



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** ఏప్రిల్ 20న హైదరాబాదులోని సుందర్యయ్య విజ్ఞాన కేంద్రం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు తోకల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన అనంతరం మరింత దూకుడుగా కార్మిక ప్రయోజనాలకు భంగం, పారిశ్రామిక వేత్తలకు ఊతం ఇచ్చే నాలుగు లేబర్ కోడ్ను అమలుకు పూనుకున్నాడని ఆరోపించారు. దేశంలో గల 70% సంపద 5% గల పారిశ్రామికవేత్తల దగ్గర పోగుపడి ఉంది. కేవలం 30 శాతం సంపద 75% దీని వలన రైతు, కార్మికుల పరిస్థితులు మరింతగా క్షీణించాయి. చాలీచాలని జీతాలతో, పెరిగిపోతున్న ధరలతో జీవించడం కష్టంగా మారింది.అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కల్పించడానికి వచ్చిన చట్టాలు పి. ఎఫ్.. % ఈఎస్ఐలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన చెందారు. దేశంలో 40 కోట్ల మంది కార్మికులు వున్నారనీ . కాని ప్రావిడెంట్ ఫండ్ (పి.ఎఫ్.) కేవలం 7 కోట్ల మంది కార్మికులకు మాత్రమే అమలు జరగడం సిగ్గుచేటన్నారు. దేశం నుండి బ్రిటీస్ వారు వైదొలగి ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నా కార్మిక చట్టాలు కార్మికులందరికి చేరలేదని తెలిపారు. మోడీ అధికారానికి వచ్చిన తర్వాత ఉన్న చట్టాలను తొలగిస్తున్నారని దేశంలో ఈ.పి.ఎఫ్. పెన్షన్ లబ్దిదారులు 80 లక్షలకు పైగా వున్నారు. సంవత్సరాల తరబడి పి.ఎఫ్. వాటా చెల్లించి 58 సం౹౹ల రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ రూ. 1000 నుండి రూ. 2000 తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస ఈ.వి.ఎఫ్. పెన్షన్ రూ.9 వేలు వుండాలని,చేస్తూ జరిగే కార్మిక సమ్మెకు సిద్ధం కావాలని కోరారు.ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్లకు అమ్మివేసే చర్యలను నిరసిస్తూ, పేదలకిచ్చే సంక్షేమ పథకాలను ఎత్తివేసే కుట్రలను తిప్పికొట్టాలని, పారిశ్రామికవేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు, బ్యాంకులను లూటీ చేయడానికి అవకాశం కల్పించే మోడీ చర్యలను 2025 మే 20 నాడు జరిగే "దేశవ్యాపిత కార్మిక - ఉద్యోగ సార్వత్రిక సమ్మె"ను విజయవంతం చేయాలని 8 నాడు జరిగే "సమ్మె సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సులో టీయుసీఐ కె.సూర్యం, ఎస్.ఎల్. పద్మ, ఏఐటీయుసీ బాలరాజు, సీఐటీయు పాలడుగు భాస్కర్, ఐఎఫ్టీయు ఎం. శ్రీనివాస్, హెచ్.ఎం.ఎస్. రెబ్బ రామారావ్, ఐఎన్టీయుసీ చంద్రశేఖర్, టీఎన్టీయుసీ ఎం.కె. బోస్, బీఆర్ఎస్ఎకెవీ రాంబాబు %ఉ% ఉద్యోగ కార్మిక నేతలు ప్రసంగిస్తారని పేర్కొన్నారు.


# మధ్యాహ్న భోజన పాత్రల బరువు విద్యార్థులు మోయాల్సిందేనా

- డీ ఇ ఓ రాక రోజే విద్యార్థుల వెట్టి చాకిరిలి
- ఉపాధ్యాయులు రాజులైతే విద్యార్థులు బానిసలు అవుతున్నారు
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలురు లో విద్యార్థులు నిత్యం మధ్యాహ్న భోజనానికి వంటలు చేసిన బరువైన వంట పాత్రలను మోస్తూ ఉన్నారు. అంతేకాకుండా విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట సామాగ్రి పాత్రలు ట్రాలీ ఆటోలో రాగా ఉపాధ్యాయులు విద్యార్థులచే ఆ పాత్రలను మోయించడం వంటి దృశ్యాలు పాఠశాలలో నిత్యం జరుగుతూ ఉన్నాయి . గతంలో కూడా పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం బరువైన రాళ్లు తీయించడం వంటి వెట్టి చాకిరి పనులు చేయించవద్దు అని ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకుని వెళ్లిన కూడా ప్రధాన ఉపాధ్యాయుడు , ఉపాధ్యాయులలో మార్పు రాకపోవడం చాలా బాధాకరమని సోమవారం రోజు మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి పెద్దపల్లి డిఇఓ తో పాటు విద్యాశాఖ అధికారులు హాజరవుతున్నారు అనే విషయం తెలిసి కూడా ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు ఏమాత్రం జంకు లేకుండా విద్యార్థులచే మధ్యాహ్న భోజన పాత్రలు , మధ్యాహ్న భోజన అవసర నిమిత్తం వచ్చిన నూతన సామాగ్రిని పసిపిల్లలైన విద్యార్థులచే ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు దగ్గర ఉండి విద్యార్థులచే వెట్టి చాకిరి చేయించడాన్ని అటుగా వెళు తున్న కొందరు విద్యార్థుల తల్లిదండ్రులను ఆవేదనకు గురి చేశాయని ఇట్టి విషయాన్ని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే విద్యార్థుల పనులు విద్యార్థులే చేసుకోవాలి లేకుంటే మరి వారికోసం ఎవరు వచ్చి చేస్తారు అని సమాధానం చెప్పడం చాలా బాధాకరమని రాజుల వలె ఉపాధ్యాయులు దగ్గరగా ఉండి బానిసలు వలే విద్యార్థులచే వెట్టి చాకిరి చేయించడం చాలా బాధాకరమని అంతేకాకుండా పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించడం సరైన విధానం కాదని పిల్లలు విద్యను అభ్యసించడానికి వస్తున్నారా లేక పాఠశాలలో పనులు చేయడానికి వస్తున్నారా అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మంథనిలోని ప్రతి పాఠశాలలో ఇదే పరిస్థితి కనబడుతుందని ఇంత జరిగితే విద్యా కమిటీలు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంచార్జి మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకనే పలు పాఠశాలల్లో విద్యార్థులు వెట్టి చాకిరికి గురవుతున్నారని తిరిగి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే జిల్లా , మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

# తలకొండపల్లి మండలలో ఘనంగా శ్రీ సీతా రాముల కళ్యాణం



## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని గట్టిప్పలపల్లి,జంగారెడ్డి పల్లి గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది.గట్టిప్పలపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యానానికి విచ్చేసిన భక్తులకు గ్రామస్తుల కోరిక మేరకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. అనంతరం జంగారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. హనుమాన్ దేవాలయానికి రూ.40,000/-( నలభై వేలతో) శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి పెయింటింగ్ పనులు పూర్తి చేసిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమాల్లోఆయా గ్రామాల మాజీ సర్పంచ్లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలి



**అగ్నిధారన్యూస్ "(సిద్దిపేట్"** సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో వినతి పత్రం సమర్పించిన నేతలు ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి బీసీలకు కార్యక్రమం నిర్వహించడానికి బడ్జెట్ లేదు అని మాతో ప్రస్తావించడం బిసి సంఘాలుగా మేం నిరసన వ్యక్తం చేయడం జరిగింది .అయినప్పటికీ మేము బీసీ సంఘాల ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేస్తాము కనీసం స్టేజి మైకు మీరు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది .అయినప్పటికిని వారు కొద్దిపాటి నామమాత్రంగా మాట్లాడినట్టు మాకు అనిపించిందని అన్నారు .మేము కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బీసీలకు అన్యాయం చేస్తున్నారు ఎందుకు బీసీలను చిన్నచూపు చూస్తా ఉన్నారు. మీరు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేస్తారు ,ఢిల్లీలో మాతో వచ్చి ధర్నాలో పాల్గొంటారు కానీ మీరు అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో బీసీ మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపడం లో కనీస భాగస్వాములు కారు ఎందుకు అదేవిధంగా బీసీలకు బడ్జెట్లలో కేటాయించే నిధులు కూడా నామ మాత్రమే కేటాయించడం నిధులలో మహనీయుల జయంతులకు ఏమైనా ఖర్చు చేస్తారంటే అవి కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లా కు చెందిన పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉండి కూడా జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ కూడా బీసీ వర్గానికి చెందినవారే కావడంతో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా మనం మాత్రం బీసీ కుల సంఘాలు కలిసి వచ్చే సామాజిక ప్రజాసంఘాలందరినీ సమన్వయం చేసుకుంటూ ఏకతాటిపైకి తెచ్చి ఒక సామాజిక ఉద్యమం లా మహనీయుల ఆశయాలను సాకారం చేసేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన శ్రీహరి యాదవ్ ,లక్కరసు ప్రభాకర్ వర్మ, కర్ణెకంటి నవీన్ గౌడ్ ,మామిండ్ల ఐలయ్య యాదవ్ ,ఆకుల ప్రశాంత్ ,తొట్ల పర్శ రాములుముదిరాజ్ ,ఒగ్గు బాలమల్లు%వఇ% ఎంపీపీ,బొల్లు రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్ ,వేముల నగేష్ ,ఈర్ల సత్తయ్యముదిరాజ్ ,మండల్ ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com